సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 04, మార్చి 2025 పేజీలు - 8

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు



## జిల్లాలో 32 కేంద్రాలు ఏర్పాటు

### ఈనెల 5నుండి25 వరకు జరుగుతాయని కలెక్టర్ వెల్లడి

కోదాడ, మేజర్‌న్యూస్ : జిల్లాలో మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్ మిడియేట్ వార్షిక పరీక్షలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. సూర్యాపేటలో 13 పరీక్ష కేంద్రాలు, కోదాడలో 8, నడిగూడెంలో 2,హుజూర్ నగర్‌లో 2,మఠంపల్లిలో1, నేరేడుచర్లలో1, తిరుమలగిరిలో 2, తుంగతుర్తిలో 2,ఆత్మకూరు (ఎస్) మండలంలో 1 పరీక్ష కేంద్రం జిల్లాలో మొత్తం 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక్క రోజు ముందుగానే చూసు కోవాలని, అలాగే ప్రతిరోజూ పరీక్ష కేంద్రానికి ఒక్క గంట ముందుగానే చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయినీల పై

# శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

## గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల

## ఆకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంలోని అన్నారం ఎక్స్ రోడ్డు వద్ద గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేసినారు, ఈ తనిఖీలోని భాగంగా ఈ పాఠశాలలో 36 మంది ఉపాధ్యాయుల కుగాను ఐదుగురు ఉపాధ్యాయునులు మాత్రమే ప్రేయర్‌కు హాజరైనారని తెలిపినారు. చాలామంది ఉపాధ్యాయినిలు పైరవీలు, డిప్టేష్న ద్వారా దూరప్రాంతాల నుండి ఈ పాఠశాలకు బదిలీ చేసుకొని సమయపాలన పాటించడం లేదని అన్నారు. అనంతరం పాఠశాల హాజరు రికార్డులను పరిశీలించి హాజరుకాని ఉపాధ్యాయులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో

# గెలుపు బాటలో శ్రీపాల్ రెడ్డి

- కొనసాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కౌంటింగ్
- పూర్తయిన 17వ రౌండ్...
- శ్రీపాల్ రెడ్డి 9021 ఓట్లు, గెలుపు కోసం 11822 ఓట్లు





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగుతుంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 24, 135 పోలుకాగా ఇందులో 494 ఓట్లు చల్లనివిగా గుర్తించారు. మొదటి ప్రాధాన్యతలో శ్రీపాల్ రెడ్డికి 6035, అలుగువెల్లి నర్సిరెడ్డికి 4820, హర్షవర్ధన్ రెడ్డికి 4437, పూల రవీందర్ కు 3115 ఓట్లు పోలయ్యాయి. గెలుపొందాలంటే పలువురు అభ్యర్థులు ఎలిమినేషన్ అయిన తర్వాత11,822 వచ్చిన వారే నే విజేతగా ప్రకటిస్తారు. 17వ రౌండ్ పూర్తయ్యేసరికి శ్రీపాల్ రెడ్డికి7673, అలుగువెల్లి నర్సిరెడ్డికి 5660, హనుమంత రెడ్డికి 5309, పూల రవీందర్‌కు 3992 ఓట్లు వచ్చాయి. అయినప్పటికీ ఫలితం తేలలేదు. పూల రవీందర్ కూడా ఎలిమినేట్ అయ్యారు. దీంతో శ్రీపాల్ రెడ్డికి 9021 ఓట్లు రాగా, అలుగువెల్లి నర్సిరెడ్డికి 6448, హర్షవర్ధన్ రెడ్డికి 6034 ఓట్లు వచ్చాయి. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ నినాదం పనిచేయలేదు. రెడ్డిల వైపే బీసీలు మొగ్గు చూపినట్లు ఫలితాలను చూసి అర్థమవుతుంది. ఏదేమైనాప్పటికీ శ్రీపాల్ రెడ్డి గెలుపు బాటలో ఉన్నారు.

# మత్స్య నారసింహునిగా స్వామి వారు

## తిరుమాడవీధుల్లో భక్తులకు దర్శనం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుచున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయము శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామి వారిని "మత్స్యావతారములో" అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయనీకులు అత్యంత వైభవముగా ఆలయ తిరువీధులలో ఊరేగించినారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి కార్యనిర్వాహణాధికారి ఏ.భాస్కరరావు, ఉపకార నిర్వహణఅధికారి, సహాయ కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. మత్స్యావతార విశిష్టత: లోక కళ్యాణార్థము భగవానుడు అవతరించిన అవతారములలో మొదటిది మత్స్యావతారము. బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామివారిని మత్స్య నా రసింహునిగా అలంకరించి తిరువీధి మహోత్సవము నిర్వహించుట ఎంతో ప్రత్యేకమైన ఉన్నది. ఒకనాటి కల్పాంత సమయమున సోమకాసురుడను రాక్షసుడు బ్రహ్మ నుండి వేదములను అపహరించి జలార్ణవములోనికి పారిపోయెను. భగవానుడు వేదములను రక్షించి తిరిగి బ్రహ్మ దేవునికి అప్పగించేనని మత్స్య పురాణము పేర్కొనుచున్నది. భక్త రక్షణలో భగవానునికి గల విలక్షణమైన దయా గుణమునకు సంకేతముగా ఈ అవతార వైభవము సూచించుచున్నది. సాయంకాలము స్వామి వారిని అర్చకులు శేష వాహన శేవలో అలంకరించి తిరుమాడ వీధులలో స్వామివారు భక్తులకు దర్శనం.

## మిషన్ భగీరథ నీళ్లు సరఫరా వస్తున్నా...

# చుక్క నీరు రాకపాయే..?

- రత్తిపల్లిలో మిషన్ భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు
- ట్యాంక్ ఓవర్ ఫ్లో అవుతున్నా పట్టించుకోనీ సిబ్బంది



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆ గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు సరఫరా ప్రతి రోజూ వస్తుంది. కానీ ఆ నీళ్లు ఎక్కడికి పోతున్నాయని అంతు చిక్కడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని రత్తిపల్లి గ్రామానికి ప్రతి రోజూ మిషన్ భగీరథ నీళ్లు సరఫరా వస్తుందనీ, కానీ చుక్క నీళ్లు పట్టుకోవడం లేదని గ్రామస్తులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా కాలనీలలో నీళ్ళు రావడం లేదని గ్రామానికి చెందిన కాలనీ వాసుల నుండి విమర్శలు వస్తున్నాయి. మిషన్ భగీరథ నీళ్లు ప్రతిరోజు గ్రామానికి సరఫరా వస్తున్న కానీ గ్రామానికి చెందిన సిబ్బంది సకాలంలో కాలనీలకు వదలకుండా నిర్లక్ష్యం చేయడంతో ట్యాంకులు నిండి వృధాగా వెళ్లిపోతున్నాయని గ్రామస్తులు మండిపడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు వచ్చినప్పుడు ట్యాంక్ నిండగానే సిబ్బంది సక్రమంగా కాలనీలకు వదిలితే ఈ సమస్య ఉండదని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సరిగా పట్టించుకోక పోవడం వలన గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ నీళ్లు కొరత ఏర్పడినదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని మిషన్ భగీరథ నీళ్లు గ్రామంలో అన్ని కాలనీలకు సరఫరా అయ్యే విధంగా మిగతా 2లో

సూర్య



# జీవితాన్ని ప్రభావితం చేసేదే సైన్స్

## విజ్ఞాన దర్శిని చైర్మన్ రమేష్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి నిద్రించిన తర్వాత కూడా మన జీవితాన్ని సైన్స్ ప్రతిక్షణం ప్రభావితం చేస్తుందని విజ్ఞాన దర్శిని చైర్మన్ టి రమేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ సంబరాలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనను తాను ప్రశ్నించుకోవాలని ప్రశ్న నుండే కొత్త ఆలోచనలు ఉద్భవిస్తాయని వాటినుండి నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని అన్నారు. మనం చూసే ప్రతి దాని లో ప్రత్యేకతను చూడాలని అప్పుడే భావి సైంటిస్టులుగా ఎదుగుతారని అన్నారు. మూఢనమ్మకాలను గ్రామాల్లో అరికట్టాలని దానికి విద్యార్థులుగా సైన్స్ టెంపర్ అలవర్చుకొని ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంటను మింగడం, మంటలను చేతిపై, శరీరంపై అంటించుకోవడం, చేతిలో మంటలు మండించడం తదితర ప్రదర్శనలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. విద్యార్థులతో సైన్స్ మ్యాజిక్కులు చేయించి మంత్రముగ్ధులను చేశారు. అంతకుముందు మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు మానవ జీవితానికి సైన్స్ ఉపయోగం అనే అంశంపై వ్యాసరచన, కవితలు, పాట లు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ సైంటిస్టుల వేషధారణ లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో విజ్ఞాన దర్శని ప్రతినిధులు శోభ, స్థానిక సైన్సు ఉపాధ్యాయులు అంజయ్య, వెంకటాచారి, లింగమల్లు, శ్రీనివాస్, లలిత కుమారి, కవిత, సుధీర్ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## మహిళ, బాలికకు తీవ్ర గాయాలు







మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా భార్యకు కూతురు తీవ్ర గాయాల పాలయ్యారు. వివరాల్లోకి వెళితే మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన మైలారపు జంగయ్య ద్విచక్ర వాహనంపై భార్య పిల్లలతో కలిసి హైదరాబాద్ వెళుతుండగా మార్గ మధ్యలో ఇబ్రహీంపట్నం దగ్గర గురునానక్ కాలేజ్ వద్ద ఎదురుగా కార్ ఢీకొడంతో జంగయ్య అక్కడికక్కడే మరణించగా ఆయ న భార్య పార్వతమ్మకు ఒక కాలు, చెయ్యి విరగగా కూతురుకు కాలు విరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిని హుటాహుటిన ప్రైవేటు దావకానకు తరలిం చారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ హాస్పి టల్‌కి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి యాదయ్య ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామాజిక కార్యకర్త పులిమామిడి నరసిం హారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ శతగ్రాత్రులతో మాట్లాడారు. అనంతరం పలువురు నాయకులు హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రిని తరలించినట్లు సమాచారం. విషయం తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

# కనీసం ఆప్షనల్ హాలిడే కూడా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

## – బూర్గు మణికంఠ గౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుండి 3.15 గంటలకు నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు మణికంఠ గౌడ్ అన్నారు. దానిని బీజేవైఎం తీవ్రంగా ఖండిస్తుంది ఆ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులు సహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయం. ఈ సమయంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయి. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసం. ఒక వర్గం వారిని మెప్పించేందుకు యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా ? తబ్లిగీ జమాతే వంటి విదేశాల్లో నిషేధిత సంస్థ మన రాష్ట్రంలో సభలు నిర్వహించుకుంటే ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారు. రంజాన్‌కు డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. రంజాన్‌కు బహుమతులు అందిస్తారు. మక్కా వెళ్లేందుకు ఉచిత వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. కానీ అయ్యప్ప, భవానీ, హనుమాన్ భక్తులకు మాత్రం ఎలాంటి మినహాయింపులూ ఇవ్వడం లేదు. హిందూ పండుగలకు ప్రత్యేక నిధులూ కేటాయించరు. శివరాత్రి పండుగ సందర్భంగా హిందువులంతా ఉపవాసం, జాగరణ చేస్తారు. మరుసటి విశ్రాంతి తీసుకుంటారు. కనీసం అప్షనల్ హాలీడే కూడా ఇవ్వలేదు. పైగా హిందూ పండుగల సమయంలో నిబంధనల పేరుతో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఇదేనా సమానత్వమంటే ? హిందువులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకనా ? కాంగ్రెస్ తీరు తీవ్ర అభ్యంతరకం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలి. విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్ ను మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సాయి ప్రతాప్‌నగర్‌లో మూడేళ్లలో చోరీ

## మూడిళ్లలో చోరీ బంగారు, వెండి నగలు, నగదు అపహరణ

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలో సోమవారం దొంగలు బీభత్సం సృష్టించారు. సాయి ప్రతాప్‌నగర్‌లోని మూడు ఇండ్లలో దొంగలు పడి బంగారు వెండి ఆభరణాలు నగదును చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలోవీరయ్య నగర్ లో నివాసముంటున్న రిటైర్డ్ వెటర్నరీ ఉద్యోగి తుమ్మరు కోటి రామలింగయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 47.5 గ్రాముల బంగారు గొలుసు, ఉంగరాలను అపహరించక పోయారు. అదే ఇంటి పైన ఉన్న శాగం వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో 15 తులాల వెండి పట్టాలను రూ 10వేల నగదును అపరహరించారు. ఇంటి పక్కన ఉన్న అలుగుబెల్లి ఇంద్రారెడ్డి అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చోరీ కోసం విఫల యత్నం చేశారు. బాధితులు పోలీస్‌లకు సమాచారం అందించడంతో వెంటనే హాలియా ఎస్ఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. నల్గొండ నుంచి క్లూస్ టీంను హాలియా ఐడి పార్టీ శ్రావణ్ బృందంను రంగంలోకి దించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవి రెడ్డి సతీష్ రెడ్డి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు కాస్మోటిక్, మెస్ చార్జీలు 40 %పెంచడం జరిగింది. నేను ఎమ్మెల్యేను అయిన తర్వాత మెయిన్ రోడ్డు నుండి ఈ పాఠశాలకు 20 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డును నిర్మింప చేయడం జరిగిందని ఉన్నారు. కానీ విద్యార్థులకు క్రమశిక్షణ చెప్పాల్సిన ఉపాధ్యాయులు తామే క్రమశిక్షణలో అతి ముఖ్య భాగమైన సమయపాలనను పాటించడం లేదని, అట్టి ఉపాధ్యాయునులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరినారు.

# చుక్క నీరు రాకపాయే..?

(మొదటిపేజీ తరువాయి)

చూడాలని కోరుతున్నారు. మిషన్ భగీరథ అధికారులు కూడా గ్రామంలో అందరికీ అందుతున్నాయా లేదా అని పర్యవేక్షించి గ్రామపంచాయతీ సిబ్బంది కాలనీ వాసులకు సకాలంలో నీళ్లు సరఫరా విధంగా చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

# పౌల్ట్రీ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పౌల్ట్రీ రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పదేళ్ల కొకసారి పౌల్ట్రీరంగం అతలాకుతలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రంగాన్ని కూడా వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించాలని డిమాండ్ చేశారు.బర్డ్‌ఫ్లూ పేరుతో లక్షలాది కోళ్లు మృతి చెందుతున్నాయని దీనివలన పౌల్ట్రీరంగాన్ని ఏర్పాటు చేసుకున్న రైతాంగం తీవ్రంగా నష్ట పోతుందన్నారు.సన్న,చిన్న కారు రైతులు పౌల్ట్రీని ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారని అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బర్డ్ ఫ్లూ వలన నష్టపోయిన రైతులను గుర్తించి ఆర్థిక సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్, జక్కుల రమణ, మహేష్ పాల్గొన్నారు.

# శివాలయం పునర్ నిర్మాణానికి విరాళం అందజేసిన పొట్టోళ్ల శ్యామ్ గౌడ్

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామంలో గల శ్రీ పద్మావతి అలిమేళ్‌మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివాలయం పునర్ నిర్మాణానికి తన వంతు సహాయంగా 51,116 రూపాయలను విరాళంగా అందజేశారు.ఆలయ కమిటి సభ్యులు శ్యామ్ గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## – మాటూరి బాలరాజు



భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లాలో అనావృష్టి కారణంగా కరువు ఛాయలు ఏర్పడి పంటలు ఎండిపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఏఓ జగన్ కు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జలాలు అడుగండిపోయి రబీ సీజన్లో బోర్లు, బావుల కింద వేలాది ఎకరాలు సాగు కాబడిన వరి పొలాలు ఎండిపోయి నెర్రెలు పట్టినవి వరి పంట పొట్ట దశలో ఎండిపోయింది. పశువులు గొర్లు మేకలతో రైతులు మేపుతున్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టి వేయబడ్డారు స్థాయిలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వం తీసుకొచ్చితీసుకొచ్చి వరి పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారము ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి మాసంలోనే ఎండలు తీవ్రం కావడంతో భూగర్భ జలాల నీటిమట్టం తగ్గిపోయి బోర్లు, బావుల కింద సాగైనా వరి పంట ఎండిపోయింది రానున్న మార్చి ఏప్రిల్ నెలలో మరింత పంట ఎండిపోయే పరిస్థితులు దాపురించాయని అందుకు జిల్లాను కరువుప్రాంతగా ప్రకటించి ప్రభుత్వం ద్వారా కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు 25 వేల రూపాయల చొప్పున ఎకరానికి నష్టపరిహారం అందించాలని, మిర్చి కూరగాయలు రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో నేటికీ జమ కాకపోవడంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని, ఇంతలో ఎండిపోగా మిగిలిన ఆ కొద్దిపాటి వరి పంట మార్చి నెలలో వరి కోతలు రానున్నందున రైతులు మరింత నష్టపోకుండా ఈ సీజన్లో త్వరగా వ్యవసాయ మార్కెట్ కేంద్రాలను, కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వరి పంట రైతుల వారీగా, తలవారీగా నష్టాన్ని అంచనా వేసి కరువు పరిస్థితులని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి జిల్లా నాయకులు మచ్చ భాస్కర్, గడ్డమీది సోములు, పాండాల మైసయ్య, రంగా కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక ఆత్మహత్య

## పోక్సో కేసు నమోదు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి పై అంతస్తులో కిరాయికి ఉంటున్న మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు ఆ బాలిక కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన ఇంటర్ చదువుతున్న బాలిక ఇన్‌స్టాగ్రామ్ లో మోత్కూర్‌కు చెందిన మున్నాతో పరిచయం ఏర్పడిందని గత డిసెంబర్ 30న కాలేజ్ కి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లిపోయిందని తెలిపారు. అప్పుడప్పుడు ఫోన్ లో మాట్లాడుతూ ఎక్కడ ఉంటుందో చెప్పేది కాదన్నారు. మున్నాను ప్రేమిస్తున్నట్లు అతనిని వివాహం చేసుకోవడం కోసం వచ్చినట్లు తమ కుటుంబ సభ్యులకు తెలిపారన్నారు. గత రెండు మూడు రోజుల నుంచి తమ కూతురు ఫోన్ చేసి 15 వేల రూపాయలు పంపమని ఏడుస్తూ అడిగిందని, దానికి ఏమైందని అడగగా మీ అమ్మ దగ్గర డబ్బులు తీసుకురావాలని మున్నా కొట్టాడని చెప్పినట్లు తెలిపారు. తరచుగా బాలికను వేధించేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఇంటి యజమాని తెలిపారన్నారు. మున్నా పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

# మునుగోడులో విద్యుత్తు లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

## – బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగొని అంజయ్య గౌడ్

## – లోఓల్టేజ్‌తో ఇబ్బందులు పడుతున్న రైతన్నలు

## – మునుగోడు ఎంఎల్ఏ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యుత్తు లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలనీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగొని అంజయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు మండలంలో విద్యుత్తు లోఓల్టేజ్ సమస్యతో ఇప్పటికీ పలుమార్లు ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోయాయని వాపోయారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్తు లోఓల్టేజ్ సమస్యతో ట్రాన్స్ఫార్మర్ కాలిపోతున్నాయని అన్నారు. అట్టి పాత ట్రాన్స్‌ఫార్మర్‌ల స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లను మంజూరు చేసి ఫిట్టింగ్ చేయాలని కోరారు. విద్యుత్తు లోఓల్టేజ్ సమస్యపై మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించి విద్యుత్ అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఆదేశాలను జారీ చేయాలని కోరారు. ఇప్పటికే వరి పైరు పొట్ట దశలో ఉండి నీళ్లు లేక వరి పోలాలు ఎండీపోయే పరిస్థితుల్లో దాపురించిందన్నారు. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా వెళ్ళే పరిస్థితి లేదని మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు రైతన్నలు గగ్గోలు పెడుతున్నారన్నారు. వరి పోలాలకు నీరు అందక బోర్లు ఎండిపోయే పరిస్థితిలో రైతన్నలు ట్యాంకర్‌లతో నీళ్లను వరి పైరుకు పెడుతు రాన్నారనీ అవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా మండల విద్యుత్తు అధికారులు స్పందించి విద్యుత్తు లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పార్టీ కార్యకర్తలు ఆత్మస్థైర్యంతో ఉండాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు, ప్రజలు ఆత్మస్థైర్యంతో ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు మంద రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రైతులు, ప్రజలు ఆత్మహత్యలతో సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యుడు ధనావత్ మోహన్ బాబు నాయక్, జిల్లా ఓబీసీ కార్యదర్శి దేవరుప్పల ఐలయ్య, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు రామగొని వెంకటేష్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, నాయకులు కరుణాకర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, వంగ నారం రెడ్డి, వీరంతల గోవింద చారి, అలకుంట్ల ప్రవీణ్, రామగోని మహేష్, బేతాళ శివ, చేవర్తి నరసింహులు, బరిగే వీరయ్య, కొంతం కృష్ణ, శ్రవణ్ కుమార్, చీకోటి కృష్ణ, బాబుపేట వెంకటేష్, కానుగంటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ

## – డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో నరసింహ పురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మా వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని. తమ ఇంట్లో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు కనీసం ఒకరోజైనా వారి కడుపు నింపటం పరిపాటిగా మారిందని. ఇలాంటి కార్యక్రమాలు ఆశ్రమంలో నిర్వహించుకోవడం మానసిక ప్రశాంతత లభిస్తుందని. గత కొంతకాలంగా ఇలాంటి కార్యక్రమాల సందర్భంగా. వారి కళ్ళల్లో ఆనందం చూడటం. వారి దీవెనలు ఆశీర్వాదాలు పొందడం చాలా సంతృప్తిగా ఉంటుందని. ఇలా నిరాధారణకు గురై ఎవరు లేని అనాధలకు ప్రతి ఒక్కరు ఇలా స్పందించి. కుటుంబాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా కనీసం ఒక రోజైనా వారికి మంచి ఆహారాన్ని అందించి అండగా నిలవాలని. సంపదలో కొంత ఇలాంటి పుణ్యకార్యాలకు సహకరించాలని మానవసేవే మాధవసేవ అన్న పదానికి సార్ధకత చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు, బంధువులు నరేష్, గోపి, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చందూరు జాతర



చందూరు, మేజర్‌న్యూస్ : మార్చి 4 నుండి 9 వరకు చందూరులోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ ధీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరగనుంది. స్వామి అమ్మవార్ల పట్టు వస్త్రాలను ఉదయం 50 జతల ఎద్దుల శకటం(ఎడ్ల బండి) మీద అమర్చిన మగ్గంపైన తయారు చేయనున్నారు. ఈ సందర్భంగా చండూరు పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుంది. 6న గాయత్రి యజ్ఞం, 7న విమాన రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీ భూ, నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో ఉత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పట్లన్నీ పూర్తయ్యాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగా కుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొండగడప ఫీడర్ లో నేడు మంగళవారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు త్రి పేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏ ఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా కొండగడప ఫీడర్‌లోని కొండగడప, పాటిమట్ల గ్రామాలకు త్రి పేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేసి సింగిల్ పేజ్ విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏ ఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు పై విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

### పలు పాఠశాలలో

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : తిప్పర్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యార్జన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అట్టి వృత్తి గౌరవాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ప్రధానోపాధ్యాయురాలుగా జె.ఉష కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌గా ఎస్.రితిక, జి.సౌమ్య అభినయించగా జిల్లా విద్యాశాఖా ధికారిగా ఎన్.రాకేష్, గవర్నర్, ఎంపీ, ఎమ్మెల్యేలుగా ఎం.శివ, కె.హారిక, జి.చరణ్‌లు అద్భుతంగా అభినయించి అభినందనలు అందుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి నూనె విష్ణు వెంకటేశ్వర్లు చింత శ్రీనివాస్ సారంగి సైదయ్య సిరసన వాడ సత్యనారాయణ కైరుద్దీన్ సురేందర్ రెడ్డి, కొండయ్యలు పాల్గొన్నారు.

**భువనగిరి :** పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు స్వపరిపాలన, వీడ్కోలు




ఉత్సవాలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాప కులు కాట రాజులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుమా విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించి పాఠశాలకు, గురువులకు, చల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ కాట చిన్నప్ప మాట్లాడుతూ విద్యార్థి నీ, విద్యార్థులకు పదవ తరగతి జీవితానికి తొలిమెట్టు లాంటిదని దానిని చేయకూడ దని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమా లలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభుశంభులింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

సంస్థాన్ నారాయణపురం మేజర్ న్యూస్‌: సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ గ్రామ పరిధిలోని శ్రీ స్వయంభుశంభులింగేశ్వర స్వామి దేవాలయంలో తేదిః05-03-2025 బుధవారం రోజున ఆలయ ధర్మదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో హుండీ లెక్కింపును చేపట్టానున్నారు. కావున అధికారులు, గ్రామపెద్దలు, భక్తులు సకాలంలో హాజరు కాగలరని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మల్లగారి శ్రీనివాస్

బీబీనగర్,మేజర్,న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మార్చి 4న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికలు నిర్వ హిస్తున్న సందర్భంగా ఆర్యవైశ్య యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీని వాస్ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.వారితో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.

# మెగా లోక్‌ఆదాలత్ విజయవంతానికి కృషి చేయాలి

## – సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః ఈ నెల 8వ తేదీన స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో జరగనున్న జాతీయ మెగా లోక్‌ఆదాలత్‌ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని న్యాయవాదులకు, పోలీసు అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ సూచించారు. సోమవారం న్యాయవాదులతో, పోలీస్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన లోక్‌ఆదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను రాజీ చేసి సూర్యాపేట జిల్లాలో హుజూర్‌నగర్ మొదటి స్థానంలో నిలిచేందుకు కషి చేయడం గర్వకారణమని అదే ఒరవడిని వచ్చే లోక్ ఆదాలత్‌లో కూడా కొనసాగించాలని ఆయన కోరారు. లోక్ ఆదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడంతో సత్వర న్యాయం లభిస్తుందని, కోర్టులలో పెండింగ్ కేసుల భారం తగ్గిపోతుందని ఆయన తెలిపారు. పోలీసునన్యాయవాదులు కక్షిదారులను చైతన్యవంతం చేసి అధిక సంఖ్యలో కేసులు రాజీ కావడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ శ్రీనివాసులు,




రేణుకాదేవి,న్యాయవాదులు శ్రీనివాసరావు, యాదగిరి, కృష్ణయ్య, నాగేశ్వరరావు, వీరయ్య, రమణారెడ్డి, నారాయణరెడ్డి, అంజయ్య, ప్రశాంత్, సురేష్, నాగార్జున, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రాఘవరావు, ప్రదీప్తి, సంధ్య, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనునాయక్, వివిధ మండలాల ఎస్ఐలు, న్యాయశాఖ సిబ్బంది శ్యామ్ కుమార్, సుశీల పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల హుండిల లెక్కింపు

## – హుండీల లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం రూ.8,79,634లు

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం నందు ఐదురోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవ ములలో భాగంగా భకులు సమర్పించిన కానుకలను దేవాలయ ప్రాంగణం నందు సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ భాస్కర్ పర్యవేక్షణలో హుండీల లె క్కింపును నిర్వహించడం జరిగింది.హుండీల లెక్కింపు ద్వారా రూ. 8,79,634ల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారె డ్డి, ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఓరుగంటి నరసింహారావు,కమతం శ్రీనివాస రావు, శాగంరెడ్డి గోవిందరెడ్డి, పందిరి నాగిరెడ్డి,ఉన్నూరు వెంకటేశ్వ ర్లు, గ్రామపెద్దలు కాకునూరి భాస్కర్‌రెడ్డి, ఇరిగెల పోలిరెడ్డి,శాంగరెడ్డి గోవిందరెడ్డి, భక్తులు కటకం కేశవరావు,మారం అమరప్రసాదరావు, కొప్పురా వూరి సుబ్రహ్మణ్యం,పోలీస్ సిబ్బంది, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, మహిళా భక్త బృందం, ఆలయ అర్చకులు కొంకపాక శివవిష్ణు వర్ధన్‌శర్మ, . దనుంజయశర్మ, సిబ్బంది కొండారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి,రికార్డు



అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. హుండిల ద్వారా వచ్చిన ఆదాయాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో జమ చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ఘనంగా పంజాల రామాంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు

బీబీనగర్,మేజర్,న్యూస్‌: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం హైదరా బాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్లోళ్ల శ్యామ్ గౌడ్‌లు రామాంజనేయులు గౌడ్ చేత కేక్ కట్ చేయించి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ కార్యక్ర



మంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మండల కోఆప్షన్ మాజీ సభ్యులు ఎండి అక్బర్,మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు టంటం లక్ష్మయ్య, కాసుల ఆంజనేయులు గౌడ్,మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్,బెండ ప్రవీన్,రొడ్డ శ్రీనివాస్,టంటం రఘు,మంగ లింగేష్,సామల వేణు,పంజాల ప్రవీన్,గోరుకంటి నరేష్,మహేష్,నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,తూపల్లి కొండల్ రెడ్డి,గోళి నర్సిరెడ్డి, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహ రెడ్డి,అమృతం శివకుమార్,అచ్చయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,సోమ శివకుమార్, ఉప్పలాంచి శ్రీకాంత్,పండాల లక్ష్మణ్ గౌడ్,సామల ప్రవీన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,పంజాల ప్రదీప్ గౌడ్,సుదర్శన్,నవీన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయాన్ని రక్షించే న్యాయవాది కే రక్షణ కరువాయే

## 1985 సంవత్సరంలో నివాసులకు ఇంటి స్థలం విక్రయించిన మాజీ మంత్రి జానారెడ్డి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లో గల సీ టైపు 1083 ఇంటికి సంబంధించిన స్థలంలో పక్క నిర్మాణం చేసుకొని గత 50 సంవత్సరాలుగా నివాసం ఉంటుండగా ఇటీవల కాలంలో తమ ఇంటికి ఆవరణలో ఉన్న వెనకాల స్థలాన్ని కొంతమంది స్థానిక నాయకుల అనుచరులమని చెప్పుకుంటూ తమ ఇంటిని కబ్జా కి గురి చేశారని ఆవేదన వ్యక్తం చేస్తుంది ఓ బాధిత న్యాయవాది స్వర్ణలత వివరాల్లోకి వెళ్తే 1973లో తమ నాన్న పేరుతో అలాట్మెంట్ అయి గత 1985 సంవత్సరంలో ప్రభుత్వంలో జానారెడ్డి సహకారంతో 200 రూపాయలకు ఆ ఇంటిని నివాసితులకు విక్రయించినారు. ఆ ఇంట్లోనే పుట్టి అదే ఇంట్లో పెరిగి ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో బార్ అసోసియేషన్ కౌన్సిల్ నెంబర్ గా నిడమనూరు కోర్టులో విధులు నిర్వహిస్తున్న కత్తి స్వర్ణలత. ఇంటి ఆవరణకు సంబంధించి వెనకాల భాగంలో ఉన్న స్థలం కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసి ఇల్లు నిర్మాణం చేపడుతున్న తరుణంలో స్థానిక సీఐ బిసన్నకి తెలుపగా వారు సైతం సమాజంలో పేరున వ్యక్తులు కాబట్టి కొంత మేరకు స్థలము విడిచిపెట్టి కట్టుబడి చేసుకోమని తనను ఒప్పించారు. అదే అదునుగా తీసుకొని ఒక ఐదు అడుగుల స్థలం విడిచి నిర్మాణం చేపడతామని ఒప్పుకొని. ప్రస్తుతం ఆ నిర్మాణం పూర్తి కావస్తుండగా ఆ ఇంటికి సంబంధించి ప్రహరీ గోడకు అనుమతించగా ఇప్పుడు అదే గోడపై పైకప్పు వేసి తదుపరి వర్షానికి పడే నీళ్లు తమ ఇంట్లోకి వచ్చే విధముగా నిర్మాణం చేపట్టా రని ఆ నిర్మాణం వల్ల వర్షం నీరు తమ ఇంట్లోకి పడే అవకాశం ఉన్నదని నిర్మాణం చేసే వారిని ప్రశ్నించగా అది తమ ఇష్టం నీకు దిక్కున్న కాడ చప్పుకోమని దుర్భాషలాడి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఒక న్యాయవాదినైన తనకే ఇలా అన్యాయం జరుగుతుంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నిస్తూ పత్రికా ప్రకటనలో తెలియజేయాటం జరిగినది బాధిత అడ్వకేట్ స్వర్ణలత.

**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**

ప్రస్తుతం నందికొండ మున్సిపాలిటీలో ఎవరికి వారే యమునా తీరే అయ్యింది, పెత్తందార్లది పైచేయిగా మారి సామాన్యులు నిలువలేక అనేక సందర్భాల్లో అన్యాయానికి గురవుతున్నారు. కబ్జాలు ఆగేది ఎప్పటికో నందికొండ మున్సిపాలిటీలో భూముల రెగ్యులరైజ్ చేసి పటిష్టమైన హద్దులతో ఇండ్ల హక్కులు ఇచ్చేది ఎప్పుడో అని స్థానిక ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు .సామాన్యుడు బ్రతకేటందుకు చిన్న గుడిసె కట్టుకుంటే అధికారులు వెంటనే స్పందించి అట్టి నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నారు. కానీ రాజకీయంగా ఆర్థికంగా ఉన్న వారికి మాత్రం ఎటువంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల మేడలు కట్టినా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు స్థానిక అధికారులు. సామాన్యుడికి తీరని అన్యాయం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా స్వర్ణగిరి

# శ్రీ వెంకటేశ్వర స్వామికి సహస్ర నామార్చన



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా, సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## మహా అన్నప్రసాద కార్యక్రమం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరులో ప్రతీ సోమవారం శ్రీ రామలింగశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా మోత్కూరు ఎస్ఐ దొమ్మేటి నాగరాజు - ఉమా రాణి దంపతులు పూజలు నిర్వహించి మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ తల్లిదండ్రులు దొమ్మేటి కొండమ్మ-మల్లయ్య ఎస్ఐ కూతురు జైనీని ఆలయకమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గుండగోని రామ చంద్రు గౌడ్, కమిటీ సభ్యులు పట్టూరి అంజయ్య, బుర్ర యాదయ్య, బయ్యని రాజు, ఉయ్యాల అంజయ్య, మర్రి ఆనంద్, కోమటి మత్యగిరి, భిక్షపతి, గుండు శ్రీను, అన్నెపు నర్సింహా, సంతు, బందేల రవి, శేఖర్ చారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ బసవ లింగేశ్వర స్వామి రథోత్సవం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ బసవలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారము దేవాలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవాన్ని పురపాలక పరిధిలోని ముక్తాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలో డప్పు వాయిద్యాలతో మహిళల కోలాటాలతో ఘనంగా స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం, సిద్దగోని మహేష్, నోముల యాదిరెడ్డి, మైసగోని మహేష్, కొండమడుగు చంద్రయ్య, కప్పుల ప్రేమ్కుమార్, జయసూర్య, గాజుల కళావతి, ఒంటెద్దు యాదయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీలింగ్ భూములకు పట్టాలు ఇవ్వాలని తాసిల్దార్‌కు వినతి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని కుదబక్షపల్లి గ్రామంలో భూమిలేని నిరుపేదలకు సీలింగ్ భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు సీలింగ్ భూములను పట్టాలుగా ఇవ్వాలని ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు చేసిన గాని ప్రభుత్వాలు స్పందించలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా సీలింగ్ భూ సమస్యల పైన తాసిల్దార్ స్పందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు నిరంజన్, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్ తదితరులు ఉన్నారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ అదనపు ఈఓ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్య చౌదరి...టిటిడి తరుపున పట్టు వస్త్రాలను ప్రధానాలయంలో ఆలయ ఈఓ భాస్కర్ రావుకు అందజేసిన టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి.



## బీజేఎంసీ శివసాయినగర్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శివసాయినగర్, పరిసర కాలనీలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీ అధ్యక్షులు రంగస్వామి, రమణారెడ్డి, రామారావు, శివశంకర్, మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్‌లు అన్నారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కే.అశోక్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి జీఎం మహేందర్ నాయక్‌కు తక్షణమే ఫోన్ చేసి అందించాలని ఆదేశించారని వివరించారు.

## భక్తిభావాలతోనే సమాజంలో శాంతి

● బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ

కొత్తూర్, మేజర్‌న్యూస్ (మార్చి 03): భక్తిభావాలు, దైవచింతనలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని కొత్తూర్ మండల బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఆధ్యాత్మికత, భక్తిభావాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి గ్రామంలో నూతనంగా చేపడుతున్న బీరప్ప దేవాలయ నిర్మాణానికి సోమవారం ఆయన 51వేల రూపాయల విరాళంను ఆలయక మిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్పస్వామి ఆలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం లభించడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. బీరప్ప దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు విరాళాలు అందజేసి ఆయన అనుగ్రహానికి పాత్రులు కావాలని ఎమ్మె సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు

● మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 03):రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి ఎర్రకుంట, ఉమర్ ఫారూకి మసీదు సమీపంలో డ్రైనేజీ సమస్య తీవ్రతను స్థానికుల ద్వారా ఫిర్యాదులు అందడంతో సోమవారం మున్సిపల్ కమిషనర్ సందర్శించి డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చేపట్టారు. స్థానికంగా ఉన్న మంది హోటల్ నిర్వాహకులే కారణమని తెలుసుకొని, హోటల్ నుండి డ్రైనేజీ నీరు వీధిలోకి రాకుండా చర్యలు చేపట్టాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు. అలా కాని పక్షంలో నోటీసులు అందజేసి, హోటల్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు హస్సన్ షా, ఎంఎ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించాలి

● మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలి ● సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు



లోయపల్లిలో నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శిస్తున్న సీపీఎం నాయకులు

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 03) : మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించి, మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. మండలంలోనే లోయపల్లి రెండో అతిపెద్ద గ్రామం కావడంతో గ్రామంలో ప్రభుత్వ హస్పిటల్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఇబ్రహీంపట్నం లేదా నగరంలోని ప్రైవేట్ హస్పిటల్ వెళ్లి వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వానికి పేద ప్రజల ఆరోగ్యం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, లేని యెడల సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బోయపల్లి సుధాకర్, గ్రామ కార్యదర్శి ఊరుపక్క లింగం, శాఖ కార్యదర్శి కిరణ్, నాయకులు వెంకటయ్య, యాదయ్య, జనార్దన్, శేఖర్, శ్రీకాంత్, జంగయ్య, గణేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# 5నుండి 14వరకు ఉపాధిహామి సామాజిక తనిఖీ గ్రామసభలు

● ఈనెల 15న మండల పరిషత్ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక ● వివరాలు వెల్లడించిన ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ ఏపిఓ నర్సింగ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 03): మాడ్గుల మండలంలోని అన్ని గ్రామపంచాయతిల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈనెల 5 నుండి 14వరకు సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ మాడ్గుల ఏపిఓ నర్సింగ్ తెలిపారు. నాలుగు విడతలుగా నిర్వహించే గ్రామసభల్లో భాగంగా మొదటి విడతగా ఈనెల 5న నల్లవారిపల్లి, నల్లజెర్వు, ఈనెల 6న కొత్తబ్రాహ్మణపల్లి, అప్పారెడ్డిపల్లి, కొల్కులపల్లి, బ్రాహ్మణపల్లి, కలకొండ, నాగిల్ల గ్రామాలలో అదేవిధంగా ఈనెల 7న నర్సంపల్లి, 8న కాట్రగానితాండ, అందుగుల, 9న అవురుపల్లి, జయరాంతాండ, దొడ్లపహాడ్, సుద్దపల్లి, గిరికొత్తపల్లి, అంతంపేట,



ఈనెల 10న కూభ్యతాండ, 11న ఇర్విన్, పకీరతాండ, పల్గుతాండలలో గ్రామసభలు ఉంటాయని ఏపిఓ తెలిపారు. అదేవిధంగా మూడో విడతగా ఈనెల 12న సంద్రాల్ల గడ్డతాండ, చంద్రాయన్‌పల్లి, ఫిరోజ్‌నగర్, అన్నెబోయిన్‌పల్లి గ్రామాలలో, నాలుగో విడతగా ఈనెల 13న మాడ్గుల, నర్సాయపల్లి, 14న ఆర్కపల్లి, పల్లెతాండ, జర్పులతాండ, రాందుగ్యాల, గుడితాండ, కాశగూడెంలలో ఉపాధిహామి పనులపై సామాజిక తనిఖీ గ్రామసభలు ఉంటాయని, అదే విధంగా ఈనెల 15న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక ఉంటుందని ఏపిఓ నర్సింగ్ తెలిపారు.

# 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి




ఎల్ఆర్ఎస్‌పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పై పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో సోమవారం కమీషనర్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడతూ ఈ నెల 31 వరకు ధరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వనియోగదారులకు 25 శాతం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. అలాగే అనుమతి లేని లేఅవుట్లలో 10 శాతం రిజస్ట్రేషన్ అయ్యి మిగతా వాటిని కూడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌తో పాటు ఎల్ఆర్ఎస్ ఛార్జీలు చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఎల్ఆర్ఎస్ పై ఎలాంటి సందేహాలు ఉన్న పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ మేనేజర్ కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు నివారణకు కృషి చేయాలి..

మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 3):

అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సీతారాం దూళిపాళ అన్నారు. ఆ మద్య మణికొండ మున్సిపల్‌లోని తరుచు అగ్ని ప్రమాదాలు సంబవిస్తుండంతో అందుకు గానూ అగ్ని ప్రమాద నిరోదక వాహనాలు మున్సిపల్‌లోని ఏర్పాటుచేయాలని బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి నానాక్‌రాంగూడా పైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ఐఆర్‌డిఎ ఆఫీసు వెనుక గల సంబంధిత అధికారి డైరెక్టర్ జనరల్ ఫైర్ సర్వీస్ నాగిరెడ్డిని కలిసి మణికొండలో దాదాపు 2 లక్షల మంది పై చిలుకు జనాబా ఉన్నదని ఫైర్ సర్వీస్‌లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఫైర్ సర్వీస్ ఏర్పాటుచేయాలని వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో




వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధన్‌రాజ్, ముఖ్యకార్యదర్శి గుట్టమీది నరేందర్, సినియర్ నాయకులు అందె లక్ష్మణ్‌రావు, గౌరుకంటి విఠల్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, యాలల కిరణ్, కందాడ ప్రవీణ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మహమ్మద్, సుమన్, యాలల బెన్ని, అశ్వక్ అలి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి...

● ఎమ్మెల్యే రాం మ్మోహన్ రెడ్డి



ఆలయ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం.

పరిగి,మేజర్ న్యూస్ (మార్చి 03)ః శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే రాం మ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యుల పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు హాజరైయ్యారు. నూతన కమిటీ ఛైర్మన్ గా ఛైర్మన్ పార్థసారథి పంతులు,పాలకవర్గం సభ్యులుగా గోపాల్,సురేఖ రెడ్డి,ఆలూరి నర్సింలు,పాండ్య అర్చకుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ....మొదటగా ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఏర్పాటు చేయాలని ఆలోచన చేసిన మొట్టమొదటి వ్యక్తి నేనే అని 2014లోనే ఆలయ కమిటీ కోసం ఈవోను నియమించడం జరిగిందని ఆలయ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ఉంటే అది పారదర్శకంగా చేయకుండా అప్పటి ప్రభుత్వం తాత్కాలిక స్టే తీసుకురావడం జరిగిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలను మార్చి 9,10,11 మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, హిందూ బంధుమిత్రులందరూ కూడా బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అభివృద్ధిలో భాగ్యస్వాములు కావాలని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. పరిగి పట్టణంలోని కిష్టమ్మ గుడి తండాలో ఉన్న కృష్ణుడి అభివృద్ధికి చేస్తానని, అదేవిధంగా కుల్కచర్ల మండలంలోని పాంబండ ఆలయ అభివృద్ధి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారికి 80 కోట్ల రూపాయలతో టెంపుల్ టూరిజం నిర్మించాలని ప్రణాళికను అందించడం జరిగింది తొందరలోనే మంజూరు కావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పూడూరు మండలంలోని దామగుండం 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన శివుడి ఆలయం ఉందని పరిగి నియోజకవర్గంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పరశురాం రెడ్డి, వైఫ్ ఛైర్మన్ అయూబ్, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,కుల్కచర్ల మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ పవర్,మల్లేష్,పాలాద్రి శ్రీనివాస్ గుప్తా,దండు అశోక్,చిన్న నరసింహులు,రాజపుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఆలయ కమిటీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ టీ ఆర్ ఆర్.

# గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం.. అభినందనీయం...



సమావేశంలో మాట్లాడుతున్న ప్రహ్లాద్ రావు, ఎమ్మార్వో, ఎస్ఐ.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 03)ఃగ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు, ఎస్ఐ అన్వేష్ రెడ్డి, తహసిల్దార్ మురళీధర్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల ప్రాంగణంలో బిగ్ టీవీ మరియు మహావీర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బిగ్ టివి, మహావీర్ ఆస్పత్రి సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలు మరెన్నో నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. ఈ యొక్క క్యాంపుకు విశేష స్పందన లభించింది. కుల్కచర్ల మరియు మిగతా గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు మొత్తంలో 306 మంది తరలివచ్చి తమ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబ ర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ జానకి రామ్ చౌహాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రహ్లాద్ రావు.

## కొల్తూర్‌లో బిస్మిల్లా హలీం షాప్ ప్రారంభం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 03)ః మూడు చింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా జగన్ గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆదిల్ ఏర్పాటు చేసిన బిస్మిల్లా హలీం షాప్ను ఆదివారం గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ ముస్లిం సోదరులకు విశేషమైన పండుగ అని, 41 రోజులు ఉపవాస దీక్షలు పాటించి భక్తి భావంతో ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొల్తూర్ గ్రామం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, జగన్ గుడా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి, నరసింహారెడ్డి, స్వామి, ప్రవీణ్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన తహసిల్దార్ వెంకటేషం...



బషీరాబాద్,మేజర్ న్యూస్ (మార్చి 03)ః
బషీరాబాద్ మండలం పరిధిలోని మంతన్ గౌడ్ గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేశం,మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌లతో కలసి ప్రారంభించారు.తహసీల్దార్ వెంకటేశం ఆ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ కావడం విశేషం.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ...

● అడ్కిచెర్ల– పాషాపూర్ మార్గ మధ్యలో వ్యక్తి మృతి



మృతుడు జైసింగ్.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 03): గుర్తు తెలియని వహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల బాయిమీదితండాకు చెందిన జైసింగ్ (22) పెద్దేముల్ మండల పాషాపూర్ తండాకు చెందిన అమ్మాయితో ఓ ఏడాది క్రితం వివాహం జరిగింది. వారికి ఎలాంటి సంతానం లేదు. అదివారం సాయంత్రం భార్యను తీసుకరావడానికి జైసింగ్ బైక్ పై పాషాపూర్ వెళ్లాడు. అడ్కిచెర్ల –పాషాపూర్ మార్గ మధ్యలో కింద పడి తలకు తీవ్రగాయం అయింది.అది గమనించిన గ్రామస్థులు కుటుంబ సభ్యులకు సమాచారం అందచేశారు. అప్పటికే జైసింగ్ మృతి చెందాడు.ఇంతకు జైసింగ్ బైక్ పై నుండి కింద పడి చనిపోయాడ ? ...లేక గుర్తు తెలియని వహ నం ఢీ కొట్టి చనిపోయాడ అన్న దానిపై పూర్తి విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి చాంధీబాయి పోలీసులకు పిర్యాదు చేసింది. చాంధీబాయ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ చేస్తామని ఎస్ఐ తెలియచేశారు.

# ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(మార్చి 03):అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన సంగయ్య గౌడ్ కు చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ పండ్ నుండి 90 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్ రెడ్డి, తాండూరు మండల సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, ఐనెల్లి కాంగ్రెస్ నాయకులు హరీశ్వర్ రెడ్డి ఉన్నారు.

## ఫిబ్రవరిలో ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలు సీజ్...

# రూ.46,62,375 జరిమాన

● ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్‌లో లేదా మీ సేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలి

● జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 03)ఃవికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమానాను ఒక్క నెలలోనే వసూలు చేయడం జరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీ సేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పోందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలి

**- ఎస్సీ వర్గీకరణ శాస్త్రియంగా చేయాలి**

**- మాదిగలకు కమిషన్ నివేదిక ప్రకారం 11% కేటాయించాలి**

**- మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు 2 పదవులు కేటాయించాలి**

**- ఈ నెల 4 నుండి 10 వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో ప్రదర్శనలు చేపట్టాలి**



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీక రణ శాస్త్రీయ బద్ధంగా అమలు చేయాలని మా అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ యాదాద్రి భువన గిరి జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఈ నెల 4 నుండి 10వరకు మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలి అని పిలుపునిస్తూ మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులను కేటాయించాలి అని డిమాండ్ చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేసి మాదిగలను మోసం చేయాలని చూస్తున్న కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పడానికి, ఈ నెల 15న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా ప్రదర్శనకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారు. కావున అన్ని మండల, గ్రామాల నుంచి మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి అని పిలుపు నివ్వడం జరిగింది. ఎంఎస్పీ జిల్లా నాయకులు గోసంగి పరమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ, జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ,సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్ మాదిగ,బొట్ల దేవదాస్ మాదిగ, భూడిద సురేందర్ మాదిగ, ఆడేపు శ్రీనివాస్ మాదిగ, గట్టు రాములు మాదిగ, పందుల భిక్షపతిమాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ, ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, గోపి నాగరాజు మాదిగ, వద్దిగళ్ల రాజు మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగలతో పాటు ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**గ్రామసభల్లో కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు అందజేయాలి**

**ఈనెల 10న జరిగే కౌలు రైతుల ధర్నాకు తరలిరావాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పాశ్య పద్మ**




కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రామసభల్లో కౌలు రైతులను గుర్తించి భూమి ఉన్న రైతులతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశ్య పద్మా అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలాజీనగర్‌లో కౌలు రైతుల సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణతో కలిసి రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించకపోవడంతో ప్రభుత్వ అందించిన బోనస్ డబ్బులు కౌలు రైతులకు దక్కలేదని ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. కౌలు రైతులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని వారి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తామన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల భీమా వంటి సంక్షేమ పథకాలను కౌలు రైతులను గుర్తించి వారికి అందజేయాలన్నారు. మార్చి 10న దేశవ్యాప్తంగా జరిగే ధర్నా కార్యక్రమానికి కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొల్లు ప్రసాద్, జక్కుల రామారావు, బానోతు నెహ్రూ, బండమీది వెంకన్న, బెజవాడ వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటయ్య, కంబాల శ్రీనివాస్, పాపిరెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఉత్సవ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# ధ్యానం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది



కోదాడ, మేజర్‌న్యూస్ : జ్ఞానం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని పలువురు వక్తలు అన్నారు. చిలుకూరు మండల కేంద్రంలో సోమవారం హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన ఉత్సవ కార్యక్రమంను జోనల్ కోఆర్డినేటర్ సిహెచ్ వరప్రసాద్, సిహెచ్ ఎల్ఎన్ చారి, నారాయణరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేస్తూ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పెద్దలు యువకులు పాల్గొన్నారు. ధ్యానము యొక్క ప్రాధాన్యతను గురించి



వివరించారు. కార్యక్రమానికి ముందుగా వేముల కోటయ్య తన ఫ్లూట్ వాయిద్యం ద్వారా అందర్నీ ఆహ్లాదపరిచారు. జోనల్ కోఆర్డినేటర్ వరప్రసాద్ ధ్యానము యొక్క ప్రాధాన్యతను గురించి వివరిస్తూ ధ్యానం వల్ల మానసిక ఉల్లాసము కలగడమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో గంగిరెడ్డి వెంకటరెడ్డి, కస్తూరి రాములు, బొడ్డు వీరయ్య, కేతిరెడ్డి రామిరెడ్డి, కనకదుర్గ, స్వర్ణలత, సీతారామాచారి, సామ్రాజ్యం, మాధవి, అనిత, లక్ష్మి, వెంకయ్య, శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, మహేంద్ర, కోటిలింగం, శంకర్,గ్రామ పెద్దలు కస్తూరి సైదులు, ఎస్కే హుస్సేన్,దొడ్డ సీతమ్మ, కొడాలి వెంకటయ్య పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రమదానం

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పే బ్యాక్ సోసైటీ ఆధ్వర్యంలో శ్రమదానం చేయడం జరిగినది. అందులో భాగంగా స్వచ్ఛందంగా రామకృష్ణ సహకారంతో హిల్ కాలనిలో2 చోట్ల మట్టి పోయించి శ్రమదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోసెస్, పుల్లారావు, రామదాసు, పెంచలరాజు, నకులరావు, వీరబాబు, బిఆర్ అంబేద్కర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

